# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.27-06-2025.

**అప్పటిలో సంచలనం సృష్టించిన " సైనేడ్ ఉపయోగించి చేసిన పది హత్యల కేసులలోని నింధితులకు విజయవాడ అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో "జీవిత కారాగార శిక్ష " మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.**

2019 వ సంవత్సరంలో ఏలూరులో కాటి.నాగరాజు గారి అనుమానాస్పద మృతి పై 174 Cr.P.C కేసుగా నమోదు అయినది. దీనిపై అప్పటి ఏలూరు డీఎస్పీ దిలీప్ కిరణ్ గారు మరియు ఏలూరు రూరల్ సీఐ అనుసూరి శ్రీనివాసరావు గారు మరియు వారి సిబ్బంది దర్యాప్తు జరిపారు. ధర్యాప్తులో అధికారులు అనుమానితులైన ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారించగా నాగరాజుది అనుమానాస్పద మృతి కాదని సైనేడ్ ఉపయోగించి హత్య చేశారని తెలుసుకోవడం జరిగింది. అంతేగాక దానితోపాటు మరో 9 హత్యలు చేశారని గుర్తించి ముద్దాయిలైన ఏలూరు కు చెందిన వెల్లంకి సింహాద్రిని మరియు విజయవాడ ఏరియాకు చెందిన షేక్ అమీనుల్లా బాబులను అరెస్టు చేయడం జరిగింది.

ఈ హత్యలలో విజయవాడ సిటీ అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిదిలో నివశిస్తున్న కృష్ణాజిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామమునకు చెందిన గండికోట భాస్కర్ రావు గారిని కూడా పైన తెలిపిన నింధితులు సైనేడ్ ఉపయోగించి హత్య చేశారని తెలుసుకున్న గండికోట భాస్కర్ రావు భార్య గండికోట పద్మావతి గారు ఇచ్చిన ఫిర్యాదు పై అప్పటి అజిత్ సింగ్ నగర్ ఇన్స్పెక్టర్ ఎస్ వి వి లక్ష్మీనారాయణ గారు క్రైమ్ నెం

**379/2019** U/s 302, 392 ఐ.పి.సి.గా  కేసు నమోదు చేసి ముద్దాయిలను పి.టి.వారెంట్ పై కోర్ట్ లో హాజరు పరిచినారు.

ఈ కేసు విచారణలో హతుడు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పరిచయమైన ఏలూరు కి చెందిన  వెల్లంకి సింహాద్రి @ శివ మరియు విజయవాడకు చెందిన షేక్ అమీనుల్లా బాబు @బాబు @ శంకర్ లతో ఎక్కువ లావాదేవీలు జరిపేవాడు, ఈ క్రమంలో హతుడిని నింధితులు అతనికి తెలియకుండా ప్రసాదంలో సైనేడ్ కలిపి హత్యచేసినారు.

అనంతరం నింధితులు  ఏలూరు కి చెందిన  వెల్లంకి సింహాద్రి కి  మరియు విజయవాడకు చెందిన షేక్ అమీనుల్లా బాబు @బాబు లపై నేరం రుజువు కావడంతో సెవెంత్ అడిషనల్ డిస్టిక్ట్ సెషన్స్ జడ్జ్  శ్రీ బందెల అబ్రహం గారు నింధితులకు జీవిత ఖైదు మరియు ఒకొక్కరికి  రూ.25 వేల రూపాయలు జరిమానా విధించారు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. జేమ్స్ గారు సి.ఎం.ఎస్ ఇన్స్పెక్టర్ జగదీశ్వర్ రావు గారు, ప్రస్తుత అజిత్ సింగ్ నగర్ ఇన్స్పెక్టర్  బి హెచ్ వెంకటేశ్వర రావు గారు, సి.ఎం.ఎస్ ఎ.ఎస్. ఐ ఎం కోటిరెడ్డి గారు, పర్యవేక్షణలో 11 మంది సాక్షులను విచారించడం జరిగింది.

-- XX --